అక్రమంగా సముద్రంలో ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర -యస్ .రాయవరం : మండలంలోని గుడివాడ వాకపాడు రెవిన్యూ పరిధిలో సముద్రం తీరాన ఇసుక అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయి .సి ఆర్ జెడ్ పరిధిలో అటవీ భూమిలోని సముద్రం ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లపై ఇసుకను తరలించకపోతున్నారు ఇటీవల గుడివాడ రెవెన్యూ పరిధిలో అటవీ శాఖ అధికారులు ఇసుక తరలించకుండా గొయ్యిలు తవ్విన యధావిధిగా ఇసుకను తరలిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి .ఇప్పటికైనా ఇసుక తవ్వకాలు జరగకుండా సంబంధించిన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిర్మాణాలు కూల్చివేసి, పంచాయతీ స్థలం స్వాధీనం చేసుకోండి

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణంలోని రాజుగారి బీడులో ఆక్రమణలో ఉన్న పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి, ఈవోపీఆర్డి డేవిడ్ ను ఆదేశించారు. రాజుగారిబీడులో రెండు కోట్లు విలువైన పంచాయతీ స్థలం కబ్జా గురైందంటూ పత్రికల్లో వార్తలు ప్రచురితం అయ్యాయి. దీనిపై స్పందించిన హోం మంత్రి అనిత కోర్టులో పంచాయతీకి అనుకూలంగా వచ్చిన ఆర్డర్ కాపీని పరిశీలించారు. పంచాయతీ అనుకూలంగా కోర్టు తీర్పు ఇస్తే స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగించి, స్వాధీనం చేసుకోవాలని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని మంత్రి అనిత ఆదేశించారు.

స్కూలుకు వెళ్లాలంటే శ్మశాన వాటిక దాటాల్సిందే...!

భయాంతో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు

సరైన రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర-దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలోని కలిగొట్ల పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజూ శ్మశాన వాటికలో నుండి బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సివస్తుంది. ఇటువంటి దుస్థితి బహుశా ఈ రాష్ట్రంలోనే మరి ఎక్కడ ఉండదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. పిల్లలు రోజు వెళ్ళే ప్రతి అడుగు భయంతో వెళ్ళే పరిస్థితి ఇక్కడ ఉంది. కలిగొట్ల జెడ్పీ హైస్కూల్ సువిశాలమైన వాతావరణంలో విద్య వెలుగులు వెదజల్లు తోంది, కాని ఇక్కడ చదివే ప్రతి విద్యార్థిని, విద్యార్థులు మనసుల్లో మాత్రం ప్రతి రోజు ఒక భయం, ఆందోళనతోనే వేళ్ళే పరిస్థితి ఉంది. ఉదయం వేళ అంతగా భయపడమని, కానీ సాయంత్రం తిరిగి వస్తున్నప్పుడు శ్మశాన వాటికలో నుండి రావాలంటే భయభ్రాంతులకు గురి కావలసి వస్తుందని పిల్లలు ఆందోళన చేందుతున్నారు. చీకటిపడితే చుట్టూ ఎవరూ కనిపించరు. ఒక్కోసారి పక్షులు ఎగిరిన శబ్దం వినిపించినా గుండె గట్టిగా పట్టుకుని రావలసి వస్తుందని, పసిపిల్లలు మాటల్లో ఆవేదన ఇంతా అంతాకాదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల దుస్థితిని చూసి తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు. పిల్లలు చదువుకోవడానికి వెళ్ళే పసి హృదయాలు ఎలాంటి భయాందోళన ఉండకూడదంటారు. వారు ఆనందంగా పాఠశాలకు వెళ్తే వారి ఆనందమే గ్రామ శ్రేయస్సు అని అందరూ అంటుంటారు. కాని ఇక్కడ పరిస్థితి దానికి విరుద్ధం. .ఈ గ్రామంలో ఎంతో మంది మేథావులకు, రాజకీయాలకు పేరు గాంచిన గ్రామమని ఇటువంటి గ్రామం లో విద్యా వెలుగులు ఉన్నత విజ్ఞానాన్ని నింపే పాఠశాలకు రహదారి సౌకర్యం కల్పించకపోవడం దారుణమైన దుస్థితి ఏర్పడిందని, ఇకనైనా దేవరాపల్లి మండల అధికారులు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ వెంటనే వెంటనే దీనిపై స్పందించి ఈ రహదారి సమస్యను పరిష్కరించి పిల్లల్లో భయందోళన పోగొట్టి వారి మనస్సులో అనందోత్సవాలను నింపాలని డి.వెంకన్న , స్థానికులు కోరుతున్నారు.

జిల్లాలో కనుమరుగు కానున్న చెరకు...

విశాలాంధ్ర-కే కోటపాడు: జిల్లాలో చెరకు సాగు భారీగా తగ్గింది. దశాబ్దం క్రిందట 42 వేల హెక్టార్లకు తక్కువ కాకుండా సాగు చేసేవారు. ప్రస్తుతం ఐదు వేల హెక్టార్లకు పెరగడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చెరకు సాగు కర్మరుగయ్యే ప్రమాదం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. రైతులు చెరకు సాగుపై ఆసక్తి చూపించడం లేదు. పోనీ బెల్లం తయారీ చేద్దామంటే వాటి ధరలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయి. ఎకరా భూమిలో చెరకు సాగు చేసేందుకు 77,000 ఖర్చు అవుతుంది. ఆదాయం 60 వేలకు మించడం లేదు. దీంతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే తుమ్మపాల తాండవ ఏటికొప్పాక చక్కర కర్మాగారాలు మూతపడ్డాయి. ఉన్న ఒకే ఒక్క గోవాడ ఫ్యాక్టరీ ఎప్పుడు మూతపడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ ఫ్యాక్టరీలో 2018 -19 సీజన్ లో నాలుగు లక్షల 79 వేల టన్నుల చెరకు క్రషింగ్ చేయగా 2023 -24 సీజన్లో కేవలం లక్ష 70 వేల టన్నుల చెరుకు క్రషింగ్ కు పడిపోయిందని ఆంధ్రప్రదేశ్ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు అన్నారు. ఫ్యాక్టరీలో జరిగిన అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రజాప్రతినిధులు కూడా దోషులను కాపాడటం వల్ల ఫ్యాక్టరీకి ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. వాటన్నింటి ఫలితమే నేటికీ ఏడు నెలలు దాటినా ఫిబ్రవరి నెలలో చెరకు తోలిన రైతులకు ఇప్పటివరకు పేమెంట్లు గాని చనిపోయిన రైతు మెంబర్లకు సంక్షేమ నిధి చెల్లింపులు కానీ ఇవ్వలేకపోయా రన్నారు. రైతులకు సుమారు రెండు కోట్ల రూపాయలు కార్మికులకు 10 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయన్నారు. కాటాల నుండి చెరకు సప్లై చేసిన రైతులకు కళాసీలకు కూడా బకాయిలు ఉన్నారని అన్నారు. ఈ విధంగా పూర్తిగా అప్పుల ఊబిలో చిక్కుకుపోయిన కర్మగారాని కి 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి కూటమి ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కాసు బాబు కోరారు.

సుఫల జాగృతి 8వ వార్షిక మహాజన సభ

విశాలాంధ్ర-చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామంలో ఆదివారం ది. సుఫల జాగృతి ఉద్యాన పంటల ఉత్పత్తిదారుల సంఘం, 8వ వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. సుఫల జాగృతి కార్యాలయంలో సంస్థ చైర్మన్ నాగిరెడ్డి చినకాసులు అధ్యక్షతన నిర్వహించిన మహాజన సమావేశానికి ముఖ్య అతిథిగా జాగృతి సంస్థ సీఈవో కుమారి కెఎల్ఎన్ మౌక్తిక హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించారు. సంస్థ 2024- 25 వార్షిక నివేదికను చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంస్థ సీఈవో కె.అరుణ కుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.. 66.27 లక్షల టర్నవర్ చేసామని, సంస్థ లో సభ్యులు 653 మంది ఉన్నారన్నారు. రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో 6.85 లక్షల రుణాలు అందజేశామని, రైతులకు వివిధ సేవలు సంస్థ ద్వారా అందించామని, సంస్థ భవిష్యత్ ప్రణాళికను రూపొందించనట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధి పథంలోకి పాలకవర్గ సభ్యులతో కలిసి తీసుకు వెళ్తామని ఈ 8వ వార్షిక సందర్భంగా తెలియజేశారు. అనంతరం జాగృతి సంస్థ సీఈఓ అరుణ కుమారి మాట్లాడుతూ సంస్థకు సొంత భవనం నిర్మించుకోవాలని , ఈ ఆర్థిక సంవత్సరంలో కోటి రూపాయలు టర్నవర్ చెయ్యాలని , సంస్థలో రైతులకు డివిడెంట్ ఇవ్వాలని తెలియజేశారు. సభ్య రైతులు అందరు కృషి చేసి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉన్న పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంస్థ చైర్మన్ నాగిరెడ్డి చిన్నకాసులు, వైస్ చైర్మన్ రాపేటి శివ గణేష్, కొనసాగుతారని సభకు తెలియజేశారు. ఈ సమావేశానికి సంస్థ పాలకవర్గ సభ్యులు, జాగృతి సంస్థ సీఈవో కె. ఎల్.ఎన్ మౌక్తిక, అగ్రికల్చలైంట్ వి. రెడ్డి నాయుడు రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మత్స్యకార సంఘం నక్కపల్లి మండల అధ్యక్షులుగా అప్పలరాజు

విశాలాంధ్ర నక్కపల్లి : జాతీయ మత్స్యకార సంఘం నక్కపల్లి మండల అధ్యక్షులుగా అమలాపురం గ్రామస్తుడు ఎరిపిల్లి అప్పలరాజును నియమిస్తు నియమాక పత్రాని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అందజేసారు. ఈ మేరకు ఆదివారం నక్కపల్లి నూకాళమ్మ గుడి అవరణ జరిగినా ఈ సమావేశంలో ఏరిపల్లి అప్పలరాజు నక్కపల్లి మండల అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చెయించారు. ఈ సందర్భ%శీ%గా మోసా అప్పలరాజు మాట్లాడుతు మత్స్యకార సమస్యలపై పనిచెయ్యాలని అన్నారూ. నూతనంగా ఎన్నికైనా ఏరిపల్లి అప్పలరాజు మండలం లోని మత్స్యకార గ్రామాల లో మత్స్యకారులను ఒక కమిటి ఎర్పాటు చేయాలనీ అన్నారు. అలాగే మండలం లో ఎన్ని మత్స్య కార గ్రామాలు వున్నాయి ఆ మండలంలో ఎంతమంది మత్స్యకార జనాభా ఉంది అని సర్వ్ చేసే బాధ్యతలు కూడా మండల అధ్యక్షులకు అప్పగిస్తున్నట్టు స్టేట్ అధ్యక్షులు మోసా అప్పలరాజు ప్రకటించారు ఈ కార్యక్రమము లో జాతీయ మత్స్యకార సంఘం ఉత్తరాంధ్ర ఇ%శీ%చార్జీ పిక్కి కొర్లయ్య, పైకిరేపేట మండల అధ్యక్షులు సూరాడ శ్రీను మండల అధ్యక్షులు కోదండరావు లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోవిరి వెంకటేష్,వర్కింగ్అధ్యక్షులు మైలపల్లి .జగ్గారావు,అమ్మోరియ, సత్యం, అర్జీల్లి బాబ్జీ,ధోనిగోపి తదీతరులు ఉన్నారు. అనంతరం అప్పలరాజును సన్మానించిన సర్పంచ్ శంకర్రావు, జాతీయ మత్స్యకార సంఘం నక్కపల్లి మండల అధ్యక్షులుగా ఎన్నికైనా అప్పలరాజును అమలాపురం సర్పంచ్ శంకరరావు,గోవిందు,నరసింగరావులు దుస్సాలువా తో సన్మానించారు.

గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు . ఆదివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం ఎస్ టిబిఎల్ లో ఏర్పాటుచేసిన వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్రీడల్లో చిన్నారులు గెలుపొందన చిన్నారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ సమాజం లో మెగా రక్తదానం

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం ప్రేమ సమాజంలో సినిమా స్టార్, మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఆధ్వర్యం లో ఆదివారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేస్తున్న యువకులను అభినందించారు. 46 మంది యువకుల నుండి 50 యూనిట్లు రక్తాన్ని సేకరించినట్లు వైద్య బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లునాయుడు, సకురు కోటేశ్వరరావు, గర్ల్స్ హై స్కూల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు పాల్గొన్నారు.

ా=వినాయక మండపాలు వద్ద భారీ అన్న సమారాధనలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని రావులమ్మపాలెం, మొగలిపురం గ్రామాలలో అయా వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు, పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్, అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారి దర్శించుకుని భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ అన్నసమారాధనలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు , సిరపరపు వాసు , కొల్లి రామునాయుడు , శ్రీను , నూకరాజు, మౌళి, పైల మెంబెర్ దేముడు, పైల రామునాయుడు, యువ బ్రిగేడియర్ యూత్ , గండి రవికుమార్ యువసైన్యం పాల్గొన్నారు .

లక్ష్మి గణపతి దేవస్థానంలో మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన ...

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా అయిదవ రోజైన ఆదివారం మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన అనంతరం ముత్తైదువులచే లక్ష్మీదేవికి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో దీక్షాపరులైన బ్రాహ్మణోత్తములచే స్మార్తగమ శాస్త్ర ప్రకారం పరమశివునికి మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన కుంకుమ అభిషేకాలు వేద పండితులు ధవళ రామశర్మ ఆధ్వర్యంలో ధవళ చంద్రమౌళీశ్వర శర్మ, పుట్రేవు సాయి శర్మ మిస్సుల సంతోష శర్మ ల బృందం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందాచార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అథర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. స్వామివారి మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చనలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త నులబుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ..... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ మండలానికి చెందిన వాడపల్లి రాజుబాబు, నెల్లూరి చిరంజీవికి సేవారత్న అవార్డు

విశాలాంధ్ర-గొలుగొండ: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గొలుగొండ మండలానికి చెందిన ప్రజాసంకల్ప వేదిక ప్రతినిధులు వాడపల్లి రాజుబాబు, నెల్లూరి చిరంజీవి ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఉత్తరాంధ్ర విస్తృతస్థాయి సమావేశంలో ఉత్తమ సేవారత్న అవార్డును అందుకున్నారు. పేదల పట్ల సేవాభావం, బహుజన హక్కుల కోసం పోరాటం, గిరిజనులు మరియు విద్యార్థుల కోసం వివిధ ఎన్జీవోల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పత్రికా రంగంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేసినందుకు ఈ అవార్డు వీరికి లభించింది. ప్రజాసంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి చేతుల మీదుగా వీరు ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతలు ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. గొలుగొండ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు వీరికి అభినందనలు తెలిపారు.

ఈ విద్యుత్ స్తంభం అవసరమా?

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ధర్మవరం గ్రామంలోని ఎస్. రాయవరం వైపు వెళ్లే మార్గంలో విద్యుత్ వైర్లు లేని స్తంభం ఉంచడం జరిగింది ఈ స్తంభం సంబంధించి వైర్లను కొత్తగా చేసిన స్తంభాలకు అమర్చడం జరిగింది. కానీ విద్యుత్ శాఖ అధికారులు ఈ స్తంభమును నిరుపయోగంగా వదిలేయడం జరిగింది ఉపయోగపడే స్తంభాలను ఈ విధంగా వదిలేయడం పై పలువురు విమర్శిస్తున్నారు.

అనకాపల్లి-అచ్చుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులతో ఆటలాడుకోవడం తగదు

నిర్వాసిత సంఘం నాయకులు బ్రహ్మాజీ ఆరోపణ

విశాలాంధ్ర-మునగపాక: అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితులతో వివిఎంఆర్డిఏ ఆటలాడుకోవడం తగదు అని నిర్వాసిత సంఘ నాయకులు ఎస్ బ్రహ్మాజీ ఆరోపించారు.ఈ మేరకు స్థానిక పిఎసిఎస్ ఆవరణలో నిర్వాసితులతో ఆదివారం ఆయన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న వాట్సాప్ సమాచారం ప్రకారంతేదీ లేకుండా (08/2025) నోటీసులో పొందుపరుస్తూ నిర్వాసితులు వారం రోజుల్లోగా టిడిఆర్ ల పై అభ్యంతరాలు తెలియచేయాలని ప్రకటన ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.ఏ తేదీన,ఏ రోజున అభ్యంతరాలు తెలియజేసుకోవాలో తెలియక నిర్వాసితులు గందరగోళంలో ఉన్నారని విమర్శించారు.నిర్వాసితులను సమాచార లోపంతో మోసం చేయడాన్ని నిర్వాసితుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం,పునరావాసం కల్పించాలని,గజానికి రూ. 25 వేలు చెల్లించాలని,ఆర్ అండ్ బి లో చిరు వ్యాపారులకు పరిహారం ఇవ్వాలని,నిర్మాణాలు పోతున్న దగ్గర వ్యాపారులకు నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితులు ఆదారి శ్రీనివాస నాయుడు,పోలమర శెట్టి అప్పలనాయుడు,విల్లూరి జగన్నాథరావు,పెంటకోట ఆదినారాయణ నాయుడు,బొడ్డేడ జగ్గారావు,ఆదారి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన గొలుగొండ మండల సభ్యులు

సమావేశంలో పలువురికి పురస్కారాలు

విశాలాంధ్ర-గొలుగొండ : మండలంలో ఏ ఎల్ పురం గ్రామనికి చెందిన ప్రజా సంకల్ప వేదిక సభ్యులు ఎక్కల నాగేశ్వరావు అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ అంకంరెడ్డి దుర్గా ప్రసాద్. జిల్లా ఆర్టిఐ వైస్ ప్రెసిడెంట్ సుర్ల జగదీష్ నాయుడు గొలుగొండ మండల ఆర్టిఐ ప్రెసిడెంట్ గా జాతీయ అధ్యక్షులు మధురై రంగ సాయి రెడ్డి రాష్ట్ర ఆర్టిఏ అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి చేతుల మీదగా పదవీ బాధ్యతలు చేపట్టారు కార్యక్రమానికి తదుపరి ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షుడు మధురే రంగసాయిరెడ్డి ఆంధ్ర రాష్ట్ర %=×% అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి నీ కలసి శుభాకంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షుడు రంగ సాయి రెడ్డి చేతులు మీదగా వివిధ రంగాలలో సేవలు అందించిన పలు వురికి పురస్కారాలు అందజేశారు వీరిలో వం ం డ లా ని కి చెందిన వాడపల్లి రాజుబాబు, నెల్లూరి చిరంజీవి సేవారత్న అవార్డు వారి చేతుల మీదగా అందుకున్నారు . తదుపరి %=×% ఆంధ్రా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం సభ్యులకు ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజా సంకల్ప వేదిక సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-సబ్బవరం: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఉన్నత లక్ష్యాలనునిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం సాధించగలరని శ్రీ విజన్ ఐ ఐ టి & మెడికల్ అకాడమీ ఏజీఎం రిషి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శ్రీ విజన్ అకాడమీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం రిషి మాట్లాడుతూ సబ్బవరంలో కొత్తగా శ్రీ విజన్ ఐ ఐ టి & మెడికల్ అకాడమీ బ్రాంచ్ ప్రారంభించామని అన్నారు. రానున్న కాలంలో శ్రీ విజన్ అకాడమీ పేరు రాష్ట్ర నాలుమూలలా వ్యాపించేలా విద్యార్థులు కష్టపడి చదవాలని, కష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. గంగునాయుడు, ఏవో పూడి రామేంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ స్వామి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విఎమ్ఆర్డిఏ పబ్లిక్ నోటీస్ వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితులకు విఎంఆర్ డిఏ అధికారులు టిడిఆర్ లు పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వీఎమ్ఆర్డిఏ వెబ్ సైట్ లో తేదీ లేకుండా నోటీసు పెట్టారని దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని నిర్వాసితుల సంఘం కో కన్వీనర్ కె రామ సదాశివరావు డిమాండ్ చేశారు . ఆదివారం ఆయన నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భూములు, స్థలాలు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్డీవో, విఎంఆర్డిఏ అధికారులు ఏర్పాటు చేసిన గ్రామ సభలలో నిర్వాసితులందరూ టిడిఆర్ బాండ్లు వద్దని వినతి పత్రాలు అందజేశారన్నారు. కలెక్టర్ ఏర్పాటుచేసిన సమావేశంలో కూడా టిడిఆర్ లను వ్యతిరేకించారన్నారు. మళ్లీ విఎంఆర్డిఏ అధికారులు అభ్యంతరాలు తెలియజేయాలని సూచించడం అంటే చట్ట విరుద్ధం అన్నారు . టిడిఆర్ పేరుతో నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని , ఎట్టి పరిస్థితుల్లో టిడిఆర్ కు అంగీకరించే ప్రసక్తి లేదన్నారు . ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము , రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు , ఎస్ బ్రహ్మాజీ , రంగారావు , బి రామ్ కుమార్ , నిర్వాసితులు పాల్గొన్నారు .

గత 5 ఏళ్లుగా అమ్మ పేరు మీద అద్భుతమైన సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి రామాలయంలో లేట్ ఆళ్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం,ఆళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పరిసర గ్రామాల్లో గుర్తించబడిన నిరుపేద కుటుంబాలకు వూలెన్ స్వెటర్లు,నిత్యావసర సరుకుల కిట్లు ప్రత్యేకంగా పంపిణీ చేసారు.సహాయం అందుకున్న పేద ప్రజలు సంతోషంగా స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు స్నేహితులు చురుకుగా పాల్గొని విశేష సహకారం అందించారు.వారి సేవా భావాన్ని గుర్తిస్తూ స్నేహితులను ప్రత్యేకంగా సన్మానించారు.గత 5 ఏళ్లుగా తన తల్లి పేరు మీద సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తూ,పేదల పట్ల అంకితభావంతో నిలుస్తున్న శ్రీనివాసరావుకి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసారు.

వైయస్ఆర్‌కు మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు నగరంలో చెన్నై షాపింగ్ మాల్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని నియోజకవర్గానికి సంబంధించి గ్రామాల్లో, డివిజన్లో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు కెల్లా త్రినాధ రావు అన్నారు. ఆదివారం కోలగట్ల నివాసంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో మంగళవారం జరిగే ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ హెూదాల్లో ఉన్నటువంటి పార్టీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ

సమావేశంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.వి.వి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రెడ్డి బంగారు నాయుడు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, బొద్దాన అప్పారావు, రెడ్డి గురుమూర్తి, అవనాపు లక్ష్మణరావు, బండారు ఆనంద్, రంగ, పిన్నింటి సూర్యనారాయణ, బాల బ్రహ్మ రెడ్డి, ఈసరపు రామకృష్ణ, బాలి కృష్ణారావు, బోడసింగి ఈశ్వరరావు, రంగిరెడ్డి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు విభూది అలంకరణలో స్వయంభు గణేశుడు

విశాలాంధ్ర-చోడవరం రూరల్ : రాష్ట్రంలోని స్వయంభు విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరంలో స్వయంభుగా వెలసిన శ్రీ కార్యసిద్ధి గణపతి నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారు పసుపు, విభూది అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీ శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం, పురాణ కాలక్షేపం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలియజేశారు. గణపతి నవరాత్రుల్లో ఐదవ రోజైన ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

ఎస్ .రాయవరం లో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-యస్ .రాయ వరం: మండల కేంద్రం ఎస్ .రాయ వరంలో ఆదివారం భారీ అన్న సమారాధన ని ర్వ హి ం చా ర ు. గణపతి నవరాత్రుల్లో భాగంగా స్థానిక పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో గ్రామంలోని భక్తులు భారీ సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు ,ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.